


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 21 జూన్ 2025
పేజీలు 8

- అంతర్జాతీయ యోగాలో ప్రజలందరూ పాల్గొనాలి
- జిల్లా వ్యాప్తంగా 6,458 ప్రదేశాల్లో 11 లక్షల మందితో యోగాసనాలు
- మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో రాష్ట్రస్థాయిలో విజయవంతం
- యోగ సాధనలో ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కలెక్టర్, ఎస్పీ, అధికారులు

# యోగా చేద్దాం రండి





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా 6,458 ప్రదేశాల్లో సుమారు 11 లక్షల మంది తో ఒకే సమయంలో నిర్వహించను న్నట్టు, ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగాలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఒంగోలులోని మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బిఎన్ విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు పతంజలి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్

మిగతా 3లో



'యోగాంధ్ర'లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రం విశాఖకు చేరుకున్న దేశ ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలికిన విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి



రాష్ట్ర వ్యాప్తంగా యువతను భాగస్వామ్యం చేస్తూ 226 రోజుల పాటు 3,312 కిలోమీటర్ల మేర చేపట్టిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలతో రూపొందించిన 'యువగళం' పుస్తకాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి అందజేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.

# నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపం రామయ్య

- ప్రజల మనసుల్లో స్ఫూర్తినిచ్చిన గురువు
- నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, జిల్లా నేతలు, ప్రముఖులు
- తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి తరలివచ్చిన ప్రముఖులు

3 లో...





# యోగా దినోత్సవానికి ముస్తాబైన తీరం

- 10 వేల మందితో సూర్యలంక బీచ్‌లో యోగాసనాలు
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ జె.వెంకటమురళి

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల సూర్యలంక బీచ్ తీరంలో యోగా దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ జె.వెంకటమురళి పరిశీలించారు. శనివారం 10 వేల మందితో బీచ్‌లో యోగాసనాలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజలందరూ హాజరుకావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం ఉదయం 5 గంటలకు యోగాంధ్ర ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మదిలో 'సాంబన్న' చెరగని ముద్ర

- బర్లీ రైతులకు బాసటగా కూటమి సర్కారు
- సీఎం అధ్యక్షతన మూడు సార్లు క్యాబినెట్ భేటీ
- మంత్రి అచ్చెన్న కొండంత వ్యవ'సాయం'
- బర్లీ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- అన్నదాతల చెంతకు నేరుగా యంత్రాంగం
- సమస్య పరిష్కారంలో ఎమ్మెల్యే ఏలూరి సూపర్ సక్సెస్




సూర్యప్రతినిధి, ఒంగోలు

పొగాకు సాగు.. ఏళ్లుగా ఇదే వారి జీవనాధారం. ఆరుగాలం శ్రమించి.. వేలాది ఎకరాల్లో పండించి.. తీరా పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోతే.. గిట్టుబాటు కాకపోతే.. మధ్య వర్తులు నిలువునా ముంచేస్తే.. ఆ బాధ వర్ణణాతీతం. కుటుంబాన్ని పోషించుకోలేక.. కష్టాన్ని రోడ్డుపై వదిలేయలేక.. వచ్చిందే చాలనుకునే వారు కొందరైతే.. ఆవేదనతో ఆత్మహత్యలకు పాల్పడేవారు మరికొందరు. ఇలా దిక్కుతోచని స్థితిలో ఉన్న వేలాది రైతన్నల దీనావస్థను చూసి చలించిపోయిందా

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిది: ఎంఈఓ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టిందని,అందుకు దాతల సహకారం కూడా తోడు కావడం ఎంతగానో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని భట్టిప్రోలు గ్రామ దళితవాడలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఈ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్థానిక అయ్యప్ప సాయిరాం స్వీట్ హోమ్ అధినేత,తెలుగుదేశం పార్టీ నాయకులు గాత్రం నారాయణ పదివేల రూపాయలు విలువ కలిగిన మెటీరియల్ కిట్స్ ను అందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యకు తోడ్పాటునందించటం అభినందనీయమన్నారు.పాఠశాలలోని విద్యార్థులందరకు పెన్నులు,పెన్సిళ్లు,నోటు పుస్తకాలు నారాయణ సహకారంతో అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వే నిర్వహించిన అనగాని శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలములోని అడవులదీవి రెవెన్యూ ప్రాంతాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ మరియు తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తో కలసి భూముల రీ సర్వే నిర్వహించి ఆ ఏరియా భూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధర్ రావు, రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం, "పెదపులివర్రు" గ్రామ సచివాలయం పరిధి నందు యాదవుల కాలనీ లో సుమారు రూ 10 లక్షలు విలువలగలిగిన పనులను ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంబిం చారు.భట్టిప్రోలు మండల నిధుల విడుదల చేయటం జరిగింది.కాలని ప్రజలు రోడ్డు లేక ఇబ్బందులు లు ఎదుర్కొంటున్న విషయాన్నీ ఎంపీపీ లలితకుమారి దృష్టికి తీసుకు వచ్చిన నేపథ్యములో ఆమె వెంటనే స్పందించి మండల నిధులు ద్వారా రోడ్డువేయటానికి ముందుకు వచ్చారు.ఆ ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్త పరచి నారు. కార్యక్రమంలో ఎంపీపీ లలితకుమారి, జడ్పీటీసీ తిరువీదుల ఉదయభాస్కరి బాలాజి,డాక్టరు గోపి,జి.చిన్నబ్బాయి, కె.భీమయ్య,పి.ప్రసాదు, పండు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కెవికెలో యోగా దినోత్సవం: డాక్టర్ రమేష్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఉదయం 6.30 గంటలకు 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ సంగం కార్యక్రమాన్ని కె.వి.కె ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ తెలియజేశారు. యోగా మానవుని జీవితంలో ఒక భాగం అని క్రమం తప్పకుండా యోగా నిర్వహించి ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ యోగా సంగంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజాపాలనలో రెవెన్యూ శాఖదే ప్రముఖస్థానం: తహసీల్దార్





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య పాలనలో రెవెన్యూ శాఖ భూమిక ప్రముఖ మైనదని భట్టిప్రోలు తహసీల్దారు మేకా శ్రీనివాసరావు అన్నారు.రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో తహసీల్దారు అధ్యక్షత న రెవెన్యూ దినోత్సవా న్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడు తూ పరిపాలన యొక్క చరిత్ర రాజులు మరియు రాజ్యాలు యొక్క పురాతన రోజులకు చెందినదని,ఆ రోజుల్లో రాజ్యాలకు భూమి ఆదాయం ప్రధాన ఆదాయ వనరుగా ఉండేద న్నారు. మగధ సామ్రాజ్యం నుండి మొఘలుల సామ్రాజ్యం వరకు అన్ని రాజ్యాలు భూమి శిస్తూ పై ఆధారపడే రాజ్య పాలన సాగించాయన్నారు.16వ శతాబ్దంలో మొదటి సారి భూ శిస్తూ నిర్ణయం జరిగినదన్నారు .భూ శిస్తూ వసూళ్లు చేసిన సాంప్రదాయ రెవెన్యూ ఉద్యోగులే.అంటే దేశంలో అతి పురాతనమైన ప్రాచీన శాఖ మన రెవెన్యూ శాఖ.అయితే ఆధునిక రెవెన్యూశాఖ సృష్టి రూపురే ఖలు బ్రిటిష్ కాలంలోనే సంతరించుకున్నాయ న్నారు. 1786 లో మద్రాసు రాష్ట్రంలో రెవెన్యూ బోర్డు స్థాపించబడిందన్నారు. అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ రెవెన్యూశాఖ చేతుల్లోనే, తుఫానులు, వరదలు, అగ్నిప్రమాదాలు,కోవిడ్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందినప్పుడు ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపడటమే కాకుండా, పేదవానికి వ్యవసాయ భూములు పంపిణీ,ఇళ్ల స్థలాలు పంపిణీ రెవెన్యూశాఖ భుజస్కంధాలపైనే ఉందన్నారు. సభలో డి టి శాంత లక్ష్మి,ఆర్ ఐ తన్నీరు అరుణ ఫణి కుమార్,వి ఆర్ వో యన్ లక్ష్మి(ఐలవరం)ప్రసంగించారు.అనంతరం జూనియర్ అసిస్టెంట్ యన్ శ్రీనివాసరావును,వి ఆర్ వో.పి వి శివ రామ కృష్ణ(వెల్లటూరు),గ్రామ సర్వేయర్ జి స్వప్న(సూరేపల్లి),వి ఆర్ ఏ యన్ వెంకటేశ్వరరావు(ఓ లేరు)లను సత్కరిచారు.

## పూర్వీకులు మనకిచ్చిన సంపద యోగా: ఎంపిడివో





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: శరీరము, మనసు, ఆత్మల కలయిక యోగాతోని సాధ్యపడుతుందని మండల వ్యవసాయ అధికారి చుక్క విజయరాజు తెలియజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏవో విజయ రాజు యోగాసనాలు వేసి విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. వృక్షాసనము, తడాసనము, త్రికోణాసనము, మరియు యోగాంధ్ర ఫోటో కాల్ వ్యాయామసాదన చేయించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసికంగా, ఆరోగ్యంగా, దృఢంగా, ఉండటమే కాక నిత్యం ఉద్యోగ ఒత్తిడిలో లోనయ్యే అధికారులకు యోగ ఎంతో అవసరం అన్నారు. మరి ముఖ్యంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 కార్యక్రమంలో పాల్గొనడానికి ఇప్పటికి 2 కోట్ల 17 లక్షల మందికి పైగా వారి పేర్లు నమోదు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయని ఆరోజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తారని అలాగే 21వ తేదీ శనివారం నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో జరిగే యోగాంధ్ర కార్యక్ర మానికి అందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు శ్రీవన్నారాయణ, యోగా గురు వులు ఘంటా మణికుమార్, పి ఈ టి .శివ నాగలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి మోడీ శ్రీనివా సరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత



రేపల్లె, మేజర్‌న్యూస్: శారీరిక మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో దోహదపడు తుందని పట్నంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్ కె సాజిద్ భాష అన్నారు. శుక్రవారం కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు యోగాసనాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా అనేక మానసిక సమస్యలు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కరించబడతాయని ప్రతిరోజు కొంత సమయం యోగ ఆసనాలకు కేటాయిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రస్తావించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రిజ్వాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## మజ్జిగ పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎందరో రాజకీయ నాయకులు ఉంటారు నిజాంపట్నం జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ప్రజానా యకుడు ప్రజాఆదరణతో ఎదిగాడు అలాంటి ప్రజాధరణ కలిగిన నాయకుడు నర్రా సుబ్బయ్య మండలంలోని అముదాల పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలు శుక్రవారం ఎండ విపరీతంగా ఉండి ఎండలో పనిచేస్తున్న కూలీలను చూసి ఆయన మనసు తరించిపో యింది. వెంటనే తన సొంత నిధులతో 500 మజ్జిగ ప్యాకెట్లు తెప్పించి వారికి పంపిణీ చేశారు. అవిత్రాగిన మహిళలు సుబ్బయ్యను చల్లగా ఉండు తండ్రి అని దీవించారు.



## పి4తో పేదల జీవితాలలో వెలుగు

కర్లపాలెం, మేజర్‌న్యూస్:ప్రతి ఇంటిని ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పి4 పథకంను ప్రవేశ పెట్టిందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం దండు బాటలోని ఒక పేద కుటుంబంకు దత్తతు తీసుకొన్న మార్గదర్శి ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష సమకూర్చిన 10 కేజీల బియ్యంను ఎంపీడీఓ శ్రీనివాసరావు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత ,గ్రామ పెద్దలు షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని,రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి

**- ఏఐటియుసి డిమాండ్**




రేపల్లె, మేజర్‌న్యూస్: మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రేపల్లె ఏరియా గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుంచి ఉన్న 8 గంటల పని విధానం కొనసాగుతుందన్నారు. 11 సంవత్సరాల క్రితం బిజెపి నాయకత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లు ఊడిగం చేయడం కోసం కార్మికులపై కక్షగట్టి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఉందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు క్యాబి నెట్‌లో తీర్మానం చేయడం, రాత్రివేళల్లో మహిళలచే పను లు చేయించాలన్న ఆలోచన దుర్మార్గమన్నారు. తక్షణ మే క్యాబినెట్ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకో వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు సిరంశెట్టి శ్రీనివాసరావు, వేణు, శివరామకృష్ణ, సాంబశివరావు,బి. దుర్గారావు,యల్లారావు, వీరాస్వామి, అనురాధ, దుర్గాభవాని, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# రైతన్న మదిలో 'సాంబన్న' చెరగని ముద్ర

**మొదటి పేజీ తరువాయి** హృదయం. వారికి అండగా నిలవాలని పరితపించింది. తన సంకల్ప బలంతో ప్రభుత్వాన్ని కదిలించింది. పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనాలన్న సంచలన నిర్ణయానికి కారణమైంది. పేదోడి కష్టం తెలిసిన ఆ సున్నిత హృదయం పేరు ఏలూరి సాంబశివరావు. దశాబ్దాలుగా పర్చూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయనకు అక్కడి రైతుల కష్టం తెలుసు.. బర్లీ కొనుగోళ్లలో దళారులు చేస్తున్న మోసం తెలుసు.. అమాయక రైతుల ఆవేదనా తెలుసు. అందుకే.. కూటమి ప్రభుత్వం రాగానే.. రైతులను ఆదుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్నేహహస్తం అధికారుల సహకారంతో సాధించారు.. ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని అన్నదాతలకు అండగా నిలిచేలా సంచలన చరిత్రకు శ్రీకారం చుట్టారు.. వేలాది కుటుంబాల్లో ఆనందం నింపారు.

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి, పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గ్రేడ్-1 12,



వేలు, గ్రేడ్-2 6 వేల చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులమీదుగా పర్చూరు మార్కెట్‌యార్డుతో పాటు పలుచోట్ల నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టింది. దీంతో సుమారు 70 వేల ఎకరాలలో 60 మిలియన్ల పొగాకు పంటకు సరైన ధర లభించనుంది. ప్రైవేటు కంపెనీలు కొనుగోలు చేయక, సరైన ధర లేక రైతులు, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపినట్టయ్యింది.

రైతుల కష్టాలకు చెలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్‌లను సమస్య పరిష్కరించేలా చొరవ చూపాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు సమస్యలపై ముఖాముఖి నిర్వహించారు. పంటల పరిస్థితిని స్వయంగా చూసి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితిని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీరావులు సీఎంకు నివేదించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి రైతు కష్టాలను కంపెనీల తీరును నేరుగా ప్రభుత్వానికి విన్నవించారు. రైతులను ఆదుకునేలా సీఎం చంద్రబాబును ఒప్పించి అన్నదాతలకు 'సాంబన్న' అండగా నిలిచారు.

### రైతు కుటుంబాల్లో సంబరం

తీవ్ర అలజడి ఆందోళనలో ఉన్న బర్లీ రైతులకు ప్రభుత్వం కొండంత అండగా నిలవడంతో కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. కంపెనీలు కనికరించుక... ధర పతనం కావడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వమే నేరుగా రైతుల చెంతకు వచ్చి పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంత్రి అచ్చెన్నకు అన్నదాతల ఆప్తమిత్రుడు సాంబన్నకు సోదరులు చరిత్రలో ఎక్కడా లేని విధంగా చైతన్య రథాలతో, పూలవర్షంతో బాణాసంచా కాలుస్తూ కదంతొక్కుతూ సంఘీభావాన్ని ప్రకటించారు.







## నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపం రామయ్య

కందుకూరు, మేజర్‌న్యూస్: నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపం 'ప్రకాశం' ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య రామయ్య అని, ఆయన మరణం తీరనిలోటని ప్రముఖులు కొనియాడారు. కందుకూరులోని స్వగ్రామానికి వెళ్లి రామయ్యగా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. నివాళి అర్పించిన వారిలో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, దామచర్ల జనార్ధన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, జిల్లా నలుమూలల నుంచి తెదేపా నాయకులు, విద్యాసంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రతినిధులతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫామ్ కంపెనీ అజంతా సోయ లిమిటెడ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని, వేలాది ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్‌కు మంచి భవిష్యత్తు ఉందని



ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఒక హెక్టారుకు రూ.20 వేల విలువ చేసే 150 మొక్కల ను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్‌కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్ రెడ్డి, మేనేజర్ సర్తాజ్ బాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ పాల్గొన్నారు.







## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మొదటి పేజీ తరువాయి** తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వైజాగ్‌లో భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్య మంత్రి పాల్గొంటున్నారని తెలిపారు. ప్రకాశం జిల్లాలో 11 లక్షల మంది ప్రజలను యోగా కోసం రిజిస్టర్ చేసి వారందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రేపు జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ భారత దేశంలో పుట్టిన యోగా ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి భారత ప్రధాని నరేంద్రమోదీ కోరికపై ఐక్యరాజ్య సమితి 2014 జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, అప్పటినుంచి జూన్ 21న యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నేటి దైనందిన జీవితంలో అనేక ఒత్తిడిలు, సమస్యలతో జీవనం సాగిస్తున్న తరుణంలో వాటిని అధిగమించాలంటే యోగా సాధన అవసరం ఉందన్నారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ 2047లో ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్‌ను నెల రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ, మెప్మా పిడిలు నారాయణ, శ్రీహరి, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జేడి రవికుమార్, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# భూ దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు: కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖ కు ప్రత్యేక గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించారు. విజ్ఞానం పెంచుకుంటేనే రెవిన్యూశాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించగలమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ మాతృ శాఖగా రెవెన్యూ శాఖ నిలుస్తోందన్నారు. ప్రత్యేక గుర్తింపు ఉన్న రెవెన్యూ శాఖ పుట్టిన రోజును ప్రభుత్వం అధికారికంగా జరుపు కోవడానికి అనుమతులు ఇవ్వడం సంతోష దాయకమన్నారు. 240 సంవత్సరాల క్రితం రెవిన్యూ బోర్డు ఏర్పాటు కాగా, ఆ రోజునే రెవిన్యూ డే గా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆర్ ఎస్ ఆర్ మొదలైన నాటి నుండి రెవెన్యూకు ప్రత్యేక హోదా ఉందన్నారు. రెవిన్యూలో భూమి దస్త్రాల విలువ రూ.కోట్లతో సమానమన్నారు. ఇందులో పనిచేస్తే ఎంతో విలువ, హోదా లభిస్తుందన్నారు. విపత్తు సమయాలలో రెవెన్యూ శాఖ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివన్నారు. అన్ని శాఖలతో సమన్వ యంగా పనిచేసేది రెవెన్యూ శాఖ ఒకటేన న్నారు.రెవిన్యూశాఖలో అన్ని హోదాలలో శిక్షణ పొందిన తరువాతనే ఐఏఎస్ లుగా నియమితులవుతారన్నారు. రెవిన్యూ శాఖలోకి వచ్చిన ప్రతి ఉద్యోగి చట్టాలు, జీవోలపై అవగాహన పొందితేనే ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు విశేష సేవలందించే భాగ్యం రెవిన్యూశాఖ ద్వారానే ఏర్పడుతుందన్నారు. నూతనంగా రెవిన్యూలోకి వచ్చే ఉద్యోగులకు చట్టాలపై కనీసం అవగాహన ఉండటం లేదన్నారు. విధుల నిర్వహణలో మరింత ప్రావీణ్యం పొందాలన్నారు. ఈనెలఖరకు ఉద్యోగ విరమణ ముగ్గురు తహసిల్దార్లు సీతారత్నం, త్రిపుర బాల సుందరమ్మ, వెంకటరత్నంలను ప్రత్యేకంగా అభినందించారు. జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలున్న రెవెన్యూశాఖ మాతృశాఖగా ప్రాచుర్యం పొందిందని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ చెప్పారు. విపత్తు, ఎన్నికల నిర్వహణ సమయంలో రెవిన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన నాటి నుంచి రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన అధికారాలతో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కనకరాజు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మంచికి మారుపేరు మానవత్వానికి ప్రతిబింబం,రాష్ట్ర వ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమంతో టిడిపి ప్రభుత్వం ఏర్పాటులో నారా భువనమ్మ మూల స్తంభంగా నిలిచారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. నారా భువనేశ్వరమ్మకి డాక్టర్ లక్ష్మి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయులు మహానుభావులు అన్న నందమూరి తారక రామారావు కుమార్తెగా తెలుగు రాష్ట్రాల అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత మహానాయకుడు చంద్రబాబు భార్యగా యువత స్ఫూర్తి ప్రదాత భవిష్యత్ నాయకుడు లోకేష్ తల్లిగా కార్యకర్తలకు బంగారు తల్లి నారా భువనేశ్వర ని డాక్టర్ లక్ష్మీ అన్నారు. పారిశ్రామికవేత్తగా వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ సామాజిక బాధ్యతతో సేవలందిస్తున్న మారా భువనేశ్వరి ఎంతోమందికి ఆదర్శమని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## సముద్రతీరాన యోగా సాధనకు ప్రజలందరూ రావాలి: కలెక్టర్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరాన నేడు జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవ యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి. బాపట్ల మండలం సూర్యలంక బీచ్ తీరంలో ఏర్పాటు చేస్తున్న యోగాంధ్ర కార్యక్రమ వేదికను శుక్రవారం పరిశీలించారు. శనివారం 10వేల మందితో సూర్యలంక బీచ్ లో యోగా సనాలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 5 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభం అవుతుంద ని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## 'బైసాని హరితశ్రీ'కి అభినందనలు



అద్దంకి , మేజర్‌న్యూస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గురువారం ప్రకటించిన పీజీ లా సెట్ ఫలితాల్లో 113 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రధమ ర్యాంక్ సాధించి అద్దంకి కి పేరు తెచ్చిన బైసాని హరితశ్రీ కి రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పలువురు అభినందనలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అలహరి హరిప్రసాద్, పువ్వాడ రామ కోటేశ్వర రావు, అద్దంకి లేవిప్రసాద్, లక్ష్మారెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి





దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని కూటమి ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలోని డాక్టర్ లక్ష్మీ నివాసం వద్ద 31 మందికి, 26,01,259 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన అర్హులకు చెక్కులను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, మారెళ్ళ వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు మహిళలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: వైసీపీ హయాంలో చంద్రబాబుపై అక్రమంగా కేసు పెట్టి, దుర్మార్గంగా జైలులో ఉంచిన సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో నారా భువనేశ్వరమ్మ కీలక భూమిక పోషించారని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. అన్న ఎన్టీఆర్ కుమార్తె, మా మార్గదర్శి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరికి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సూచనల మేరకు ఎల్‌పి రోడ్‌లోని డాక్టర్ లక్ష్మి ఇంటి వద్ద నారా భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తూ కేక్ ను మాజీ ఎమ్మెల్యే పాపారావు కట్ చేశారు. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమెను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పాపారావు కోరారు. భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కార్యకర్తలు ప్రార్థించారు చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండె ఆగిపోయిన తేదేపా కార్యకర్తల కుటుంబాలను మీ కుటుంబంగా భావించి 'నిజం గెలవాలి' యాత్రతో వారికి అండగా నిలిచిన మీ స్ఫూర్తి పార్టీ కుటుంబసభ్యుల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కనిగిరిలో ఉచిత కంటి వైద్యశిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం ఉదయం కనిగిరి పట్టణంలో అమరావతి గ్రౌండ్స్ నందు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి,జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి యువనేత, సి.ఎస్.పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు మండల ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని మన్నేపల్లి కార్తీక్ అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం మండలంలో ప్రజలందరూ భాగస్వాములై యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని మన్నేపల్లి కార్తీక్ మండల ప్రజలను కోరారు.



## అభిషేకంతో అర్చన ఊరంతా ఉత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం – కమ్మవారిపాలెం మధ్య విరాజిల్లుతున్న శ్రీ అచ్చమాంబ పేరంటాల దేవస్థానంలో బ్రహ్మోత్సవాల రెండవ రోజు కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించగా, శంఖ, చక్ర, హారతులతో అమ్మవారికి శోభాయమానంగా సేవలు జరిగాయి. అనంతరం గ్రామోత్సవంగా అమ్మవారిని ఊరేగింపుగా గ్రామ వీధుల్లో తీసుకెళ్లారు. ఆలయ ప్రాంగణమంతా మంగళవాయిద్యాలతో మారుమోగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, సభ్యులు దుద్దుకూరు మల్లికార్జునతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తుల భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాలు ఆహ్లాదకరంగా సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు



అద్దంకి మేజర్ న్యూస్. అద్దంకి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద 11వ రెవిన్యూ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లోకల్లా రెవెన్యూ శాఖకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని మసులుకోవాలన్నారు. అనంతరం పారదర్శకంగా పని చేద్దాం, ప్రతి ఒక్కరూ పక్షపాతం లేకుండా పని చేస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కేకును కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ఉపతహసీల్దార్లు సురేష్ బాబు, సుబ్రహ్మణ్యం, మస్తాన్ రావు, ఆర్ ఐ రామారావు (శంకర్), సర్వేయరు శ్రీలక్ష్మి, ఏ ఎస్ ఓ అమరనాథ్, వీఆర్వో రాంబాబు, భాషా, వీఆర్ఏలు పాల్గొన్నారు.







# రైతులు అధైర్యపడొద్దు

## నల్లబర్లీ పొగాకును మొత్తం కొనుగోలు చేస్తాం

### గార్లపాడులో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బిఎన్‌తో కలిసి ప్రారంభించిన కలెక్టర్

మద్దిపాడు, ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు మొత్తాన్నీ కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పొగాకును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చీమకుర్తి, మద్దిపాడు, పామూరు, దొనకొండ, కొత్తపట్నం, ముండ్లమూరు, పొదిలి, తాళ్లూరు, నాగులుప్పలపాడు, ఒంగోలు వంటి 10 మండలాలలో 1088మంది రైతులు 4841 ఎకరాల విస్తీర్ణంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసినట్లు చెప్పారు. తద్వారా 50,380 క్వింటాళ్ల పొగాకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకు మొత్తాన్నీ మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి నల్లబర్లీ పొగాకును మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తున్నట్లు చెప్పారు. హెచ్.డి.ఎం రకం పొగాకును కిలో రూ.120, హెచ్.డి.ఎక్స్ రకం పొగాకును కిలో రూ.60 చొప్పున అధికారులు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. తేమ శాతం 20 లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్క్ ఫెడ్ సంస్థ మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ప్రాజెక్టు మేనేజర్ కళ్యాణ్ రామ్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ ఆదిలక్ష్మి, రైతు సంఘాల నాయకులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట భద్రత ఉండాలి

## మామిడిపాలెంలోని ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఇవిఎం) గోదాములను శుక్రవారం స్టేట్ ఎలక్షన్ డిప్యూటీ సిఈవో విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్‌లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ లక్ష్మి ప్రసన్న, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీలు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, టీడీపీ వెంకటరావు, బీజేపీ గుర్రం సత్యం, మాకినేని అమర్ సింహ, కాంగ్రెస్ పార్టీ ఎస్.కె రసూల్, రాజశేఖర్ రెడ్డి,ఉపేంద్ర, నవీన్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం ఎన్ఎస్పి కాలనీ వెనుక భాగంలో గల దగ్గుల వారి వీధిలో శ్రీ సీతారామ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి గణపతి పూజతో ప్రారంభమై స్వామివారికి వేద పండితుల మంత్రాచరణలతో మేళ తాళాలతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు దుగ్గుల వారి వీధిలో గల భక్తులు వడియ రాజులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం దర్శించవలసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్న వితరణ చేశారు.

# పొగాకును గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## సదస్సులో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించేందుకు ప్రభుత్వాలే ముందుకు వచ్చి పొగాకును కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. పొగాకు కు గిట్టుబాటు ధరలు కోరుతూ ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీరారెడ్డి అధ్యక్షత వహించారు. సదస్వము ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు కొనుగోలు వ్యాపారుల మెడలోంచి పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వాలు ధాన్యం రైతుల సమస్యలను ఏ విధంగా పట్టించుకోవడంలేదని, మద్దతు ధర కంటే రూ.200 నుండి 300 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. అన్ని పంటలకు సాగు పెట్టుబడి సాయం ప్రభుత్వాలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఆచార్య రంగ కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య, ఏపీ రైతు కూలి సంఘం సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాంచార్లు, కాంగ్రెస్ కిసాన్ సంస్థ జిల్లా అధ్యక్షులు దేవరకొండ సుబ్బారెడ్డిలు మాట్లాడారు. ఈ సమావేశంలో పొగాకు వేయడానికి కేంద్రం నాయకులు వడ్డెళ్ళ ప్రసాద్, అబ్బురి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దేవస్థానంలో పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీఅచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, గ్రామ పెద్దలు సమక్షంలో విశేష అభిషేకాలు, అలంకారంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఆయనకు అమ్మ వారి దేవస్థానం నిర్వాహకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుద్దుకురి మల్లికార్జున, పాతర్లపల్లి రాజేంద్ర, పొన్నగంటి చిన రోశయ్య తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# నీట్‌లో రారాజుగా 'స్టార్ లైట్ అకాడమి'

ఒంగోలులో 'కెవిఆర్' బ్రాండ్‌గా మెడికల్ అకాడమి

కాబోయే డాక్టర్లకు దిక్సూచిగా స్టార్ లైట్

సీనియర్ అధ్యాపకులతో మెరుగైన బోధన, సుశాలమైన సొంత క్యాంపస్‌లు

ప్రతీ ఏడాది నీట్‌లో విద్యార్థులు ప్రభంజనం, ఫ్రీ సీట్లు సొంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీట్‌లో రారాజుగా 'కెవిఆర్ స్టార్ లైట్ అకాడమీ' వెలుగొందుతోంది. ఒంగోలులో కెవిఆర్ సారథ్యంలో తిరుగులేని లెజండరీగా స్టార్ లైట్ ముందుకు సాగుతోంది. ప్రతీ ఏడాది పదుల సంఖ్యలో విద్యార్థులు ఎంబిబిఎస్ ఫ్రీ సీట్లతో అకాడమీ నుండి సంతోషంగా బయటకు వెళుతున్నారు. కాబోయే డాక్టర్లకు దిక్సూచిగా కెవిఆర్ స్టార్ లైట్ అకాడమీ దిక్సూచిగా మారింది.

**ఒంగోలులో "కెవిఆర్"బ్రాండ్‌గా మెడికల్ అకాడమీ**

కెవిఆర్ బ్రాండ్‌గా మెడికల్ అకాడమీ ఒంగోలులో దూసుకుపోతోంది. డాక్టర్లు కావాలనే విద్యార్థుల కలకు అకాడమీ భీజం వేస్తుంది. అకాడమీ అధినేత కెవిఆర్ నిబద్ధతతో అకాడమీని నడుపుతున్నారు. మెరుగైన విద్యా బోధన, సుశాలమైన క్యాంపస్‌లు అకాడమీకి సొంతం. విద్యార్థుల నాడిని గుర్తెరిగి విద్యా బోధన చేయడం కెవిఆర్‌లో ఉన్న ప్రత్యేకత. అందుచేతనే అతి తక్కువ సమయంలోనే కేవిఆర్ స్టార్ లైట్ ఒంగోలులో వెలుగులు వెదజల్లింది.

**నీట్‌లో రారాజు 'స్టార్ లైట్ అకాడమీ'**

ఈ సంవత్సరం నీట్ - 2025 దేశవ్యాప్తంగా పరీక్షలు జరిగాయి. అందులో ఫిజిక్స్ పేపర్ చాలా కష్టంగా వచ్చిన విషయం మనందరి తెలిసిందే. అయితే కాని ఆశ్చర్యమేమిటంటే అంత కష్టమైన పేపర్‌లో వచ్చిన క్వెశ్చన్స్‌ని కెవిఆర్ తను చెప్పిన క్లాస్ నోట్స్‌లో 45కి గాను 37 చూపించగలరు. తన వద్ద చదివిన స్టూడెంట్స్ ఫిజిక్స్ పేపర్‌ని కష్టంగా ఫీల్ కాని పరిస్థితి. ఆ 37 క్వెశ్చన్‌ని తాను చెప్పిన నోట్స్, వర్క్ షీట్స్‌లో చూపించడం విశేషం. ప్రతీ మోడల్‌ని క్లాస్‌లో చెప్పడం, స్టూడెంట్స్ చేత చేయించడం వలన ఈ విజయాలు స్టార్ లైట్‌కి సొంతం అవుతున్నాయి.



**డాక్టర్ల కావాలన్న కలను సాకారం చేస్తాం - స్టార్ లైట్ అకాడమీ అధినేత కెవిఆర్**

డాక్టర్లు కావాలనే విద్యార్థుల కలను మా అకాడమీ సాకారం చేసి చూపిస్తుందని కెవిఆర్ స్టార్ లైట్ అకాడమీ అధినేత కెవిఆర్ ధీమాను వ్యక్తం చేశారు. ప్రతీ సంవత్సరం మా అకాడమీ నుండి విద్యార్థులు ఫ్రీ సీట్లు సాధించుకొని బయటకు పోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది 23 మంది విద్యార్థులు ఫ్రీ సీట్లు వస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా బోధనలో ఎక్కడా రాజీపడం, బాల, బాలికలకు వేరువేరు క్యాంపస్‌లు, సొంత భవనం సముదాయం. అనుభవం కల్గిన అధ్యాపకులతో మెరుగైన విద్యా బోధన అందజయడం వలన తమ అకాడమీ ఈ విజయాలు సొంతం చేసుకుంటుందని కెవిఆర్ ఆనందంగా వ్యక్తం చేశారు.

సూర్య www.suryaa.com



# ప్రజల సహకారంతోనే సమస్యలు పరిష్కారం: ఎంపిపి అమూల్య

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజలు సమస్యలు పరిష్కరించాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ ఒకరికొకరు సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ కామూరి అమూల్య శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు సభకు పరిచయం చేసుకొని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ ద్వారా అన్ని శాఖల అధికారులచే సమీక్ష నిర్వహించడం జరిగింది. ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను వాటిని



పొందాల్సిన విధానాలను సభ్యుల దృష్టికి అధికారులు తీసుకురావడం జరిగింది . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుతున్న పథకాలను గ్రామాలలో వ్యక్తిగతంగా కావచ్చు, సమాజపరంగా కావచ్చు ఏ విధంగా పనులు జరుపుకోవాలని ఒకరికొకరం సహకారం అనేది అవసరమని సోక్ పిట్లు, కమ్యూనిటీ నీటి కుంటలు, అలాగే పేడ, దిబ్బలు లాంటివి ఏర్పాటు చేసుకునే వాటికి కూడా ప్రత్యేకమైన తొట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని,వీటిని ప్రజలలో అవగాహన పరిచి సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, డాక్టర్లు చంద్రశేఖర్, హసీనార, వ్యవసాయ అధికారి రాజశ్రీ, హార్టికల్చర్ అధికారి శ్వేత, ఏఈలు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, వీరయ్య, సుధాకర్, హెచ్ఈఓ ఆవులయ్య, ఏపీవో మహాలక్ష్మి, ఏపిఎం ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వీల్‌చైర్లు బహుకరణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న వారికి10 వీల్‌చైర్స్ డిస్ట్రిబ్యూటర్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లోరైడ్ వలన బాధపడుతున్నటువంటి వికలాంగులకు ప్రభుత్వం సహకారంతో వీల్ చైర్‌లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని నడవలేక ఇబ్బంది పడుతున్న పేదలకు ఇది వరం అని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మండల కేంద్రంలోని హాస్పటల్ నందు సేవలను ఉప యోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ భార్గవి, సిహెచ్ఓ వెంకట చెన్నయ్య, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గురురాజుకు మాల జేఏసి నాయకుల నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం (తురకపల్లి) గ్రామానికి చెందిన నడవ గురురాజు 45 గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గురు రాజు మృత దేహానికి కనిగిరి మాల జేఏసీ నాయకులు కలవకూరి శాంతరాజు, కొటికల బాలబాద్రుల, పాపబత్తిని కాశయ్య, ఆంధ్రా చిన నాగేశ్వరరావు, కనపర్తి నాగరాజు, కల్లు వెంకటనారాయణ పాల్గొని ఆయన మృత దేహానికి నివాళు లర్పించారు. మృతునికి తల్లి భార్య ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి ఉన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో చనిపోయిన గురురాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ నాయకులు కామ్రేడ్ వై.తారకనాథ్ 21వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పట్టణ స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్.కాశయ్య సహకారంతో స్టేట్ బ్యాంక్ మార్కాపురం యూనియన్ నాయకులు షేక్ గౌస్ భాష, కొతేర్వ కాశిరెడ్డి, టి.చంద్రకాంత్, పి.ఫణీంద్ర, బి.గీతాంజలి, షేక్ మస్తాన్ వలి, జి.రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ నాగూర్ షరీఫ్, కె.రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా డేను జయప్రదం చేయండి

- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగ డే పురస్కరించుకొని ఈనెల 21వ తేదీన మీ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేస్తున్న యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొని యోగాను అభ్యసించి ఆరోగ్యవంతులుగా ఉండాలని మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ యోగ చేయడం వలన శారీరక రుగ్మతల నుండి బయటపడవచ్చని, శారీరకంగా మనిషి దృఢంగా ఉండేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాను చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. నేడు జరిగే యోగా డేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని విత్తనాలు దుకాణాల్లో తనిఖీ నిర్వహించి,పరీక్షలు నిమిత్తం సజ్జ ,పెసర విత్తన నమూనాలను సేకరించి పరీక్షలు (మొలకశాతం, నాణ్యత, నీటి శాతం) కోసం ల్యాబ్ కు పంపడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాబ్దిన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్ షాపును తనిఖీ చేసి ఎరువుల వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ కాపీలు, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, స్టాక్ రిపోర్టులు, స్టాక్ సంబంధించిన ఇన్వాయిసులు, స్టాక్ ఇచ్చిన కంపెనీ సర్టిఫికెట్స్ పరిశీలించారు .సజ్జ ,పెసర నమూనాలను తీయటం జరిగింది. అలాగే సారథి ఎంటర్ ప్రైజెస్, శ్రీలక్ష్మి శ్రీనివాస ఫెర్టిలైజర్స్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ వారు కొన్న విత్తనాలకు, ఎరువులకు, పురుగుమందులకు షాపు నుంచి బిల్లులు తప్పక తీసుకోవాలన్నారు. ఎవరైనా డీలర్స్ చట్టాన్ని అతిక్రమించి సరైన దస్త్రాలు లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. రైతులకు ఎవరైనా వారు కొన్న ఎరువులకు, విత్తనాలకు, పురుగుమందులకు బిల్లులు ఇవ్వకపోతే మండల వ్యవసాయ అధికారి వారికి ఫిర్యాదు చేయాలని కోరారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని మంచి దిగుబడులు పొందాలని, అలాగే ఎలాంటి నకిలీ విత్తనాలు బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రసన్నాంజనేయస్వామి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై పెరిగిన వడ్డీరేట్లు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగం కొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి సంబంధించి వివిధ వాణిజ్యబ్యాంక్ లలో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వచ్చే వడ్డీరేటు పెరిగింది. దీని ద్వారా ప్రసన్నాంజనేయస్వామికి ఇక నుంచి నెలకు రూ. రెండు లక్షల వరకు ఆదాయం సమకూర నుంది. ఈ అంశానికి సంబం ధించి సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు శుక్రవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశం అనంతరం వివరాలు వెల్లడించారు. రెండు దశాబ్దాలుగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన ఫిక్స్ డిపాజిట్ నగదు సుమారు రూ.3.83కోట్ల నిధులు అద్దంకి లోని 3 బ్యాంక్ లలో ఉన్నాయి. ఇప్పటి వరకు ఆయా డిపాజిట్లపై 5, 6 శాతం వడ్డీ మాత్రమే స్వామి వారికి చెందుతుంది. విషయాన్ని గుర్తించిన సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు సదరు వాణిజ్య బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి వడ్డీరేట్లు పెంపుపై టెండర్లు పిలిచారు. ఆయా టెండర్లను శుక్రవారం తెరిచారు. అయి నప్పటికీ బహిరంగంగా ఏ బ్యాంక్ యాజమా న్యం ఎక్కువ వడ్డీరేటు చెల్లిస్తుందో తెలియజే యాలంటూ బహిరంగ టెండర్లు పిలవగా భార తీయ స్టేట్ బ్యాంక్ యాజమాన్యం అత్యధికంగా 7.75 శాతం వడ్డీ చెల్లించేందుకు అంగీకరిం చారు.ఏపీజీబీ యాజమాన్యం 7.50 శాతం, సెంట్రల్ బ్యాంక్/ఆఫ్ ఇండియా 7.10 శాతం వరకు పరిమితమయ్యారు. దీంతో అత్యధిక వడ్డీ రేటు చెల్లిస్తామన్న భారతీయ స్టేట్ బ్యాంకుకు మొత్తం ఫిక్సెడ్ డిపాజిట్లను ఐదు విభాగాలుగా జమ చేయనున్నట్లు సహాయ కమిషనర్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విద్యాశాఖమంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు పాఠశాలలో రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్ రసూల్, యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ఎలికా శ్రీనివాసులు, యస్.వహీద్, జ్యోష్న,నాయకులు కత్తులపల్లె వెంకటరెడ్డి, రాజశేఖర్, రసూల్, బి.యేసయ్య, స్థానికులు పాల్గొన్నారు.

## అడిమ్మ తల్లి దేవాలయ సమీపంలో అధ్వానంగా పరిసరాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో మేజర్ పంచాయితీగా పేరెన్నిక గలిగిన భట్టిప్రోలులో పారిశుధ్యం అధ్వానంగా తయారయిందని ప్రజలు వాపోతున్నారు.గ్రామంలోని అద్దేపల్లి ఆదెమ్మ దేవాలయ సమీపంలో దళితవాడ ప్రక్కన పారిశుధ్యం లోపించి పరిసరాలు అధ్వాన్నంగా తయారు కావడంతో చుట్టుపక్కల వారికి దుర్గంధం వెదజల్లుతోంది. వర్షాలు పడినై అంటే ఎక్కడలేని దుర్వాసన చుట్టుపక్కల నివాస ఉండేవారికి గాని వచ్చే పోయే పాదచారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆ ప్రాంతవాసులు అనేక మార్లు పంచాయతీ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి తెలియపరిచిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడ గానే ఉన్నదని వారు"మేజర్ న్యూస్"ప్రతినిధికి తెలిపారు.ఇప్పటికైనా పంచా యతీ అధికారులు స్పందించి పరిసరాలను పరిశీలించి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## అమ్మ అనాథాశ్రమానికి బియ్యం వితరణ



మార్టూరు, మేజర్ న్యూస్: స్టేట్ బ్యాంక్ యూనియన్ మహా నాయకుడు కామ్రేడ్ వై.తారకనాథ్ వర్ధంతి సందర్భంగా కొణిదెన స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ వారు అమ్మ ఆశ్రమం లో ప్రతి రోజు జరుగుతున్న వృద్ధుల అన్నదానానికి రైస్ బ్యాగ్ అందజేశారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## యోగాంధ్ర నిర్మాణం మనందరి బాధ్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపదుతున్న యోగాంధ్ర నిర్మాణంలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధిహామీ పథకం ఏపీఓ శ్రీ వాసనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగో గులపల్లె పాఠశాలలో గ్రామస్థులకు సచివాలయ సిబ్బందికి విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా అందరూ కలిసి వివిధ రకాల యోగాసనాలు చేశా రు. అనంతరం ఏపీఓ మాట్లాడుతూ 11వఅంతర్జాతీయ యోగాదినోత్సవం వేడుకలు విశాఖలో రికార్డు సృష్టించేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ నాయక్, పాఠశాల సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'సబ్ డివిజన్ డ్రైవ్'తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంయుక్తంగా భూమిని కలిగి ఉన్న రైతులకు వ్యక్తిగత హక్కులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ఈ చర్యలలో భాగంగా ప్రకాశం జిల్లాలో జాయింట్ పట్టాదారుల భూములను వ్యక్తిగత హక్కుగా విభజించేందుకు 'సబ్ డివిజన్' డ్రైవ్‌ను ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాల క్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జాయింట్ హక్కుదారులుగా ఉన్న భూములపై తరచూ వివాదాలు, రిజిస్ట్రేషన్ సమస్యలు, పథకాలలబ్ధిలో అడ్డంకులు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గత సంవత్సరంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించిన గ్రామసభలలో వచ్చిన అర్జీలను పరిశీలించి, కొన్ని జాయింట్ ఎల్పీయంలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జనవరి 2025లో సబ్ డివిజన్ అప్లికేషన్ రుసుమును రూ 500 నుండి కేవలం రూ. 50 కనిష్ఠ సేవా ఛార్జీగా తగ్గించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో 298 గ్రామాల్లో ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ డ్రైవ్‌ను జూన్ 30వ తేదీ లోగా పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులకు సూచించడమేకాక, రూ. 50 కనిష్ఠ సేవా ఛార్జీ కూడా అదే తేదీ వరకు మాత్రమే వర్తించనుంది. అందువల్ల రైతులు జూన్ 30వ తేదీ లోగా తమ సంయుక్త భూములపై వ్యక్తిగత హక్కుల కోసం అవసరమైన దరఖాస్తులు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సబ్ డివిజన్ డ్రైవ్ ద్వారా రైతులు తమ భూమిపై పూర్తి హక్కుతో వ్యవహరించగలుగుతారు, ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందగలుగుతారు, రిజిస్ట్రేషన్, రుణాలు పొందడం వంటి కార్యకలాపాల్లో సులభతరం అవుతుంది. ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం జాయింట్ పట్టాదారులకు స్పష్టమైన వ్యక్తిగత హక్కులు కల్పించడం. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ సంయుక్త భూములపై వ్యక్తిగత హక్కుల కోసం సంబంధిత రెవెన్యూ కార్యాలయాలను సంప్రదించాల్సిందిగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# రెండోసారి మండల టిడిపి అధ్యక్షులుగా మద్దినేని ఏకగ్రీవం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులుగా మద్దినేని హరిబాబును తిరిగి ఎన్నుకున్నారు. ఒంగోలులోని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే విజయ్ కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ టిడిపి పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల టిడిపి పరిశీలకులు కొండగుంట శ్రీహరి సమక్షంలో సంతనూతపాడు మండల టిడిపి కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. సంతనూతలపాడు మండలం ఎం.వేములపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గొర్ల మిట్ట గ్రామానికి చెందిన ప్రస్తుత మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబును ఒక సంవత్సరం పాటు కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ డైరీ డైరెక్టర్ సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామానికి చెందిన అబ్బూరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. సంతనూతలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులైన రావులపల్లి వెంకట సురేష్ బాబును మండల టిడిపి ప్రధాన కార్యదర్శిగా ఈ మేరకు ఎన్నుకున్నారు. మండల టిడిపి కమిటీలో తమకు స్థానం కల్పించిన సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, మండల పరిశీలకులు కొండగుంట శ్రీహరి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, తదితరులకు నూతన మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి గౌరవ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.



## రామయ్య మృతి విద్యారంగానికి తీరనిలోటు

యారవ శ్రీనివాస్

పామూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కంచర్ల రామయ్య మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర శోకం వ్యక్తమవుతోంది. శుక్రవారం ఆయన పార్థివదేహాన్ని కళాశాలలో ఉంచగా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాస్ కందుకూరుకు చేరుకుని పుష్పాంజలులు సమర్పించారు. అనంతరం కుమారుడు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ కంచర్ల రామయ్య విద్యారంగంలో ఓచిరస్థాయిగా నిలిచారన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆ మహానుభావుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు.టిడిపి నేతలు కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, బాల పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ డ్రైవ్ ప్రారంభం: తహసీల్దార్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రెసర్వే పూర్తి కాబడిన గ్రామాల యందు జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకములు అయిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం మొదలయిన పథకాలు పొందటములో ఎదురుకొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు గాను ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవును చేపట్టినది. దీనికి గాను రెవిన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్,సేవ కొరకు నిర్ధారించిన రూ. 550లు రుసుమునకు మినహాయింపు ఇచ్చి కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము రూ.50లు సంబందిత గ్రామ సచివాల యాలలో చెల్లించిన యెడల జాయింట్ పట్టాదారుల భూములను సబ్ డివిజన్ చేయబడును. ఉచిత సేవ సదవకాశము ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. సదవకాశమును రైతులు వినియోగించుకొనవలసినదిగా తెలియచేశారు.

# పట్టణానికి యోగాంధ్ర శోభ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో యోగాంధ్ర శోభ సంతరించుకుంది. పట్టణంలో ఆర్ఓబి వంతెనపై ఉన్నటువంటి ప్రహరీ గోడలు ఇరువైపులా యోగాసన చిత్రాలతో కళకళలాడుతున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో చీరాల పురపాలక సంఘం అధికారులు పుర ప్రజలను ఆకట్టుకునేలా వందలాది యోగా భంగిమలతో గోడలపై అందమైన చిత్రాలు గీయించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనదారులకు జైలు శిక్ష, జరిమానా



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 5 మందికి గిద్దలూరు కోర్టు షాక్ ఇచ్చింది. మద్యం తాగి వాహనం నడిపిన 5 మందిని డ్రంకన్ డ్రైవ్‌లో పరీక్షించిన బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో న్యాయమూర్తి కె.భరత్ చంద్ర ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించడంతో పాటు ఒకరికి 5 రోజులు ఇద్దరికీ 3 రోజులు మరో ఇద్దరికి 2 రోజులు శిక్ష విధించారు. ముద్దాయిలు 10వేలు జరిమానా కట్టని యెడల మరో 15 రోజులు పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్రారెడ్డి వాహనదారులను హెచ్చరించారు.

## ఉపాధి కూలీలకు యోగాంధ్రపై అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు సూచనల మేరకు నాగులుప్పలపాడు మండలం రాపర్ల, మెట్టువారిపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలోని 300 మంది కార్మికులకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యత గురించి బిజెపి జిల్లా పార్లమెంటరీ నాయకులు ఎల్. టెగ్రా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 21న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారని, యోగా వలన కలిగే ప్రయోజనాలను కూలీలకు వివరించారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జూన్ 21న వైజాగ్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని యోగా వల్ల కలిగే శారీరక ఆరోగ్యం, సామరస్యం, మానసిక ప్రశాంతత మరియు యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు పోథా అపర్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షురాలు పొద అపర్ణ, లక్షట్టి తేగ్రా, పి. శ్రీనివాసరావు, జాగర్లమూడి మల్లేశ్వరరావు, వీరాంజనేయులు, గంగవరపు యోబు, కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, మ్యాట్స్, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెజిబివీ ప్రిన్సిపాల్‌గా మీరున్నీసాబేగం బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్‌గా మీరు నీసా బేగం బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్నం మోటు మాల పరిధిలో గల కేజీబీవీ నందు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆమె ఎన్టీఆర్ జిల్లా రంగాపురం కేజీబీవీ నుండి ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మోటుమాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బైపీసీ గ్రూపుకు 12 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 913 అత్యధిక మార్కులు సాధించడం జరిగిందన్నారు. సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు.

## కదిరి బాబురావు కళాశాలలో ఘనంగా 'ఫేర్‌వెల్' వేడుకలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువు8వ్యవసాయ విద్యార్థులకు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గౌరవ వీడ్కోలు కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది విద్యార్థుల హర్షధ్వానాల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీన్,అధ్యాపకులు మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదివి వ్యవసాయడిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో రాణించి కళాశాల యాజమాన్యానికి అధ్యాపక సిబ్బందికి తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపి విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలి

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### వివిధ సర్టిఫికేట్ల కోసం వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు,మేజర్‌న్యూస్: జిల్లాలో భూసమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, రెవెన్యూ అధికారులతో కలసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రెవెన్యూ శాఖ కు పని అప్పగిస్తే పని అయిపోతుందని, ఎలా చేయాలని చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ ఇతర శాఖలకు ఆదర్శంగా ఉందని, రానున్న రోజుల్లో కుడా ఇతర శాఖలకు రెవెన్యూశాఖ ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ భూ సమస్యలపై, సర్టిఫికెట్స్ కొరకు పేద ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు అర్జీలతో వస్తుంటారని, క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు వారి సమస్యలను సావదానంగా విని సత్వరం పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు పనిచేసినప్పుడే ప్రజల్లో రెవెన్యూశాఖపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. తొలుత రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ స్టేడియం నుండి ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ మినీ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్థసారథి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బర్లీ రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే ఏలూరి







### పర్చూరు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం పరిశీలన

### మార్క్‌ఫెడ్ డిఎంతో ఎమ్మెల్యే సమీక్ష

### మార్టూరులో పొగాకు నిల్వ గోడౌన్ సందర్శన

పర్చూరు, మేజర్‌న్యూస్: అన్నదాతల కూటమి ప్రభుత్వం ఉంటుందని రైతులెవ్వరు అధైర్య పడొద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి నియోజకవర్గంలోని మార్టూరు, పర్చూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో పొగాకు మండెలను పరిశీలించారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన నల్లబర్లీ పొగాకును నిల్వ చేసేందుకు గోడౌన్ సౌకర్యం, సామర్థ్యాన్ని పరిశీలించారు. మార్టూరులో వ్యవసాయ మార్కెట్ గోడౌన్ సందర్శించారు. పొగాకు నిల్వసామర్థ్యం, సౌకర్యాలను, భద్రతా చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి రైతు చివరాకు వరకు మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందన్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని కొంత సమయమనం పాటించాలన్నారు. ప్రతి రైతు పంట కొనుగోలు చేయడమే తమ ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ... అధికారుల ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. పూర్తిస్థాయిలో అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన, సమీక్ష...**

పర్చూర్ మార్కెట్ యార్డులో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సందర్శించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులను రైతులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం రెండో రోజు కొనుగోలు ప్రక్రియ, పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గోడౌన్ సౌకర్యం సామర్థ్యాన్ని తదితర అంశాలపై మార్క్ఫెడ్ డియం కరుణశ్రీ, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## తల్లికి వందనం పడని రైతులు సంప్రదించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో రీసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ల్యాండ్ పొజిషన్ మ్యాప్ (ఎల్పీఎమ్ )కలిగిన లబ్ధిదారుల భూములకు సంభందించి విస్తీర్ణములు అధికంగా నమోదు కావడం వల్ల తల్లికి వందనం పథకం పడడానికి అనర్హులుగా చూపించడం జరిగిందని తహసీల్దార్ ఏ.రవి శంకర్ తెలిపారు. జాయింట్ ఎల్పీఎమ్ కలిగిన రైతులు తమ పేరునున్న భూమిని తప్పని సరిగా సింగిల్ ఎల్పీఎమ్‌గా మార్చుకొనుటకు సబ్ డివిజన్ ప్రక్రియ చేయుటకు ఈనెల 30 తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు. జాయింట్ ఎల్పీఎమ్ కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సింగిల్ ఎల్పీఎమ్‌గా మార్పు చేయించుకోవాలని రైతులను కోరారు. రీసర్వే జరిగిన అయ్యన్నపాలెం, బాల వెంకటాపురం, చెన్నకేశవపురం, చిన ఇర్లపాడు, గోసులవీడు, కంచిపురం, కృష్ణాపురం, నిమ్మమహేశ్వరపురం, రాచ గుండ్లపాడు, విజయగోపాలపురం గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా మనోజ్



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: టిడిపి నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడిగా తేళ్ల మనోజ్ కుమార్ మరోసారి బాధ్యతలు స్వీకరించారు. దివంగత నేత ముప్పవరపు వీరయ్యచౌదరికి అంత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన మనోజ్ గతంలో వీరయ్య మద్దతుతో టీడీపీ మండల అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ లో వర్గపోరు పొడచూపకుండా ఆయన కృషి చేసి విజయ్ కుమార్ విజయానికి దోహదపడ్డారు. ప్రస్తుతం నాగులుప్పలపాడు మండలంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం సమర్ధవంతుడైన నాయకుడిగా గుర్తింపు ఉండడంతో ఆయనన్ను మరోసారి పార్టీ అధ్యక్షడు గా ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్ ఎమ్మెల్యేని కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంతర్జాతీయ యోగాకు సర్వం సిద్ధం



- నేడు జిల్లా వ్యాప్తంగా 6475 ప్రదేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- ఒంగోలు మినీ స్టేడియంలో జిల్లా స్థాయి యోగ ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 గంటల నుండి 8 వరకు యోగాసనాలు
- జిల్లావ్యాప్తంగా యోగ కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలి
- టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని 6475 ప్రదేశాలలో ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు చేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని 6475 ప్రదేశాలలో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్‌ను నిర్వహించాలన్నారు. 6475 ప్రదేశాల్లో సామర్థ్యానికి తగ్గ విధంగా మొబిలైజేషన్ చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో నిర్దేశించిన ప్రదేశంలో యోగా కార్యక్రమం తప్పనిసరిగా జరగాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. గుర్తించిన యోగ నిర్వహణ ప్రదేశాల వద్ద ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేపట్టాలన్నారు. యోగా కార్యక్రమం నిర్వహించిన తర్వాత అందుకు సంబంధించిన ఫోటోలను కచితంగా అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోలు రూమ్‌లను ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో యోగ కార్యక్రమం ఒంగోలు మినీ స్టేడియంలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్లు, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొన విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేశారు. అన్నీ ప్రదేశాల్లో నిర్దేశించిన సమయంలో యోగ కార్యక్రమం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల అధికారులు వారి వారి మండల పరిధిలో యోగ కార్యక్రమాలను పర్యవేక్షణ నిర్వహించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

### మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు




చీమకుర్తి, మేజరన్యూస్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా కలసి పనిచేసే మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజాప్రతినిధులు పంచాయతీలలో లేవనెత్తి అధికారులు నీలదీశారు...

**గైర్హాజర్ శాఖలకు నోటీసులు...** 3 నెలలకు జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోతే ఎలా అంటూ ప్రజా ప్రతినిధులు ప్రశ్నించడంతో గైర్హాజరైన రెవిన్యూ శాఖ, ఎక్సైజ్ శాఖ, పరిశ్రమల శాఖలకు నోటీసులు పంపాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఇంచార్జ్ ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వారి కార్యాలయంలో సిడిపిఓ ఎం. సుచిత్ర కు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల వివిధ సంక్షేమ పథకాల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అనే పదం తొలగించాలని కోరుతూ 23 తేదీ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు అంగన్వాడిలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చినా దానిలో అంగన్వాడీలకు ఇవ్వకుండా మోసం చేసిందనీ, ఎన్నికలకు ముందు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ కి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి గతంలో పిల్లలు చదువుకి సంబంధించిన అమ్మఒడి అమలు అయనది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆదాయ నిబంధనలు పెట్టి సంక్షేమ పథకాలునీ దూరంచేయటం ఎలా సమాజసం అన్నారు. ఈ నిబంధనలు వల్ల కనీసం వితంతు పెన్షన్స్,రేషన్ కార్డ్స్,ఇళ్ల స్థలాలు, రైతు సుఖీభవ, మత్స్య కార భరోసా లాంటి మొదలైన సంక్షేమ పథకాలుకి అర్హులు కాకుండా ఉండే విధంగా ప్రభుత్వఉద్యోగి అనే పదం తొలగించాలని కోరుతూ జూన్ 23 జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో వర్కర్స్ అందరు పాల్గొంటున్నామని ప్రభు త్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ చ, హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ నాయకులు పడమటి బిక్షాలు, ఎస్ కే. బాజీ, వి నాగమల్లి, బి జ్యోతి, డి హేమలత, సిహెచ్ పద్మ, జీ పాప, డి విజయలక్ష్మి, వై. శారద. పాల్గొన్నారు.

## కనిగిరిలో యోగా ట్రయల్ రన్



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో యోగా ట్రయల్ రన్ నిర్వహించారు. యోగా అనేది శారీరక ఆరోగ్యానికి తోడు మానసిక స్థైర్యాన్ని కలిగించేదిగా మారింది. రోజువారీ జీవనశైలిలో యోగా భాగంగా ఉంటే సానుకూల మార్పులు వస్తాయి. యోగా మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్దుతుంది" అని పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. యోగా శిక్షణతో ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్ర మం సాగుతుందని వారు తెలిపారు. ట్రయల్ రన్‌లో అధికారులు, కూటమి శ్రేణులు, విద్యార్థులు పాల్గొని శిక్షకులు గురుస్వామిరెడ్డి పర్యవేక్షణలో యోగాసనాలు నిర్వహించారు. యోగా భంగిమలతో ప్రశాంతతను పొందేలా పాల్గొన్నారు.




## బహిరంగ మద్యంపై తనిఖీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పట్టణ ఎస్సై విజయ్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి పట్టణ సమీపంలోని ప్రధాన కూడలి ప్రాంతంలో యువకులు, మద్యం తాగుతుండగా గమనించిన పోలీసులు వారిని బాపట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపటం కానీ, ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వంటివి చట్టరీత్యా నేరమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జాయింట్ పట్టాదారు భూముల సబ్ డివిజన్‌కు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని రీ సర్వే పూర్తి కాబడిన గ్రామాల యందు జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడియున్న రైతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'అన్నదాత సుఖీభవ', 'తల్లికి వందనం' మొదలైన పథకాలను పొందుటలో ఎదురుకొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ను చేపట్టినది. దీనికి రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ.500లు రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలము నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ.50లు సంబందిత గ్రామ సచివాలయములలో చెల్లించిన యెడల జాయింట్ పట్టాదారుల భూములను ఉచితముగా సబ్ డివిజన్ చేయబడును. ఈ ఉచిత సేవ సదావకాశము ఈ జూన్ మాసము 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకొన్న వారికి మాత్రమే అని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు.

## 'తల్లికి వందనం' చిన్న ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నెలకు రూ.25వేలు లోపు ఆదాయం ఉండే వారందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించారని, అయితే కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తియిన సందర్భంగా తల్లికి వందనం అమలు చేస్తున్నామని ప్రకటించి అనేక మంది తల్లులకు అక్కౌంట్స్‌లో నగదు జమ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివోలో పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తామని చెప్పినప్పటికీ ట్రాక్ ఓపెన్ కావడం లేదని నిరాకరిస్తున్నారు. అతి తక్కువ ఆదాయాలు వస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, స్కీమ్ వర్కర్లకు, మున్సిపల్ కార్మికులకు తదితర ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో వారికి అమలు చేయడంలేదు. కేవలం సిఎఫ్ఎమ్ఎస్‌లు వేతనాలు తీసుకున్నంత మాత్రాన వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. వీరిలో ఎక్కువ మంది దళిత గిరిజన బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. అనేకమందికి రూ.10 వేలు అంతకన్నా తక్కువ వేతనం వచ్చేవారే. కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.25వేలు ఆదాయాలు వస్తున్నాయని, అంగన్‌వాడీలకు, వర్కరు రూ.11,500లు, హెల్పరు రూ.7వేలు, ఆశాలకు రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగులనే విధానాన్ని తొలగించి గ్రామాలలో రూ.20వేలు, పట్టణాలలో నెలకు రూ.25వేలు లోపు ఆదాయం వచ్చే వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు కోరారు. జివోలో పేర్కొన్న విధంగా పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే తల్లికి వందనం నిధులు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యోగా గురువులకు సన్మానం



రేపల్లె, మేజర్‌న్యూస్: యోగ మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి యోగా క్లాసులు నిర్వహించుచున్న యోగా గురువులను ఘనంగా సన్మానించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాకు కొంత సమయం కేటాయించి మంచి ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. అనంతరం యస్. వి. యోగా అధ్యక్షులు టి. వి. పాండురంగారావు, సర్వేశ్వర యోగి గాలి సురేష్ బాబు, మహాప్రాజ్ఞయోగి మాజేటి వరప్రసాద్, ధైర్యశాలియోగి టి. వినోద్ బాబు, యస్. వి. యోగా సెక్రటరీ కె. జగన్మోహనరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రా దినోత్సవాన్ని విజయవంతం చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: నేడు జరగనున్న 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవాన్ని అందరూ అధికారులు, ఉద్యోగస్తులు, పాఠశాలలో విద్యార్థులు విరివిగా పాల్గొని యోగాంధ్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 గ్రామ పంచాయతీలకు సంబంధించి 14 మంది మండల అధికారులను ప్రత్యేక అధికారులుగా యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకై, పర్యవేక్షణకై నియమించడం జరిగిందని, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు యోగా శిక్షకులతో కలసి గ్రామ సచివాలయాల పరిధిలో యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి, నివేదికలను ఫోటోలను పై అధికారులకు వెంటనే పంపించాల్సి ఉంటుందని తెలియజేశారు. మండల కేంద్రమైన కొమరోలులో గ్రామపంచాయతీ కార్యాలయం, జూనియర్ కళాశాల ప్రాంగణం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలలో యోగా దినోత్సవం భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని, కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ తప్పక ఉదయం 6: 30 గంటలకే పాల్గొని సహకరించాలని తెలియజేశారు.

## పుర ప్రజలను భాగస్వామ్యం చేయండి

**- ఇంచార్జ్ కమిషనర్ కృష్ణారెడ్డి**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సచివాలయాల పరిధిలో నేడు జరగనున్న యోగా సాధనలో ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బాపట్ల పురపాలక ఇన్చార్జి కమిషనర్ ఎస్ఎస్ కృష్ణారెడ్డి. బాపట్ల పురపాలక సంఘం కార్యాలయంలో సచివాలయ పరిధిలో పుర ప్రజలకు యోగా సాధన నిర్వహణపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన వేదికలను వార్డు ప్రజలతో యోగా నిర్వహించాలని యోగా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాలని యోగ వల్ల కలుగు ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. నిత్య జీవితంలో యోగా భాగంగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలమని అన్నారు. పట్టణంలోని 20 సచివాలయాల పరిధిలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశం లో మేనేజర్ లక్ష్మయ్య, రెవెన్యూ అధికారి జబ్బర్, సచివాలయం సిబ్బంది పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ యోగాడేను జయప్రదం చేయండి: బిజేపి నేత డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్ని సచివాలయాలలో పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేయడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విశాఖలో నిర్వహించతలపెట్టిన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. యోగా అనేది మన పురాతన భారతీయ సంప్రదాయానికి అద్దం పట్టే జీవనశైలి అన్నారు. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదన్న ఆయన.. అది మన శరీరానికి, మనసుకు, ఆత్మకు సమతుల్యతను కలిగించే దివ్య ఔషధం అన్నారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గించుకోవడమే కాకుండా, మానసిక ప్రశాంతత పెరుగుతుందని, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని అన్నారు.. ముఖ్యంగా నేటి వేగవంతమైన జీవనశైలిలో యోగా అవసరమైపోయిందని తెలిపారు. కాగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగాకు కేటాయించాలని సూచించారు. పిల్లల నుండి వృద్ధుల వరకు, ఉద్యోగులు నుండి గృహిణుల వరకు. అందరూ యోగా ద్వారా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని డాక్టర్ ఏలూరి ప్రజలకు సూచించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బిఇసిలో ముగిసిన రెండు రోజుల యోగా శిక్షణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యోగ సాధన తో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు యోగాంధ్ర దిశగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన రెండు రోజుల యోగా శిక్షణా తరగతులు కేర్ యోగా న్యాచురోపతి మెడికల్ కాలేజ్, పిట్టల వాని పాలెం వారి అనుసంధానంతో ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ సాధన తో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని, యోగ పూర్వికులు మనకు ఇచ్చిన ఆస్తి సంపదని యోగా ద్వారా



శారీరిక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించ వచ్చునని కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడి నుండి అధికమించ వచ్చునని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ యోగా సాధన తో శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పెంపొందించ వచ్చునని దానివలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ విధులలో పని ఒత్తిడి అధిగమించడానికి యోగ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమాదేవి మాట్లాడుతూ అందరి జీవితాలలో యోగ భాగం కావాలని ఒత్తిడి నుంచి ఉపశయనం పొందాలంటే యోగా సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ యోగా సాధన ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని అందుకు అనుగుణంగా సిలబస్ లో యోగ విద్య ఏర్పాటు చేసినామని తెలిపారు. ఈ కార్యక్రమమునకు కేర్ యోగ న్యాచురోపతి మెడికల్ కాలేజ్ సభ్యులు డాక్టర్ సుచరిత, నాగేశ్వర రావు, యోగ బోధకులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కే రాజేంద్ర, వై శృతి , ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జున రావు, అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బంది విద్యా ర్థులు పాల్గొని యోగా సాధన చేశారు.



## కేకే ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కసునూరి మౌలాలి స్కూల్ కిట్స్ అందజేత

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కసునూరి కాశమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కసునూరి మౌలాలి గండ్లపల్లి గ్రామానికి ఎలిమెంటరీ స్కూల్ 35 మంది విద్యార్థులకు సొంత నిధులచే సంవత్సరానికి సరిపడా పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లెబోయిన ప్రసాద్ అరికేశవ వారి సమక్షంలో స్కూల్ పిల్లలకు ఈ కిడ్స్ అందించడం జరిగినది. ఆ గ్రామస్తులందరూ కసునూరి కాశమ్మ ట్రస్ట్ వారికి ఆ సంస్థ అధినేత కసునూరి మౌలాలికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి నాయకులు సంద కాశిరెడ్డి, పాపా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాగౌస్‌కు టిడిపి నేతలు శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ యస్.కె ఖాజా రహంతుల్లా తనయుడు షేక్ ఖాజా గౌస్ వివాహ వేడుక సన్నిహిత వాతావరణంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పామూరు టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, సిఎస్ పురం టిడిపి మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరై వరుడును ఆశీర్వదించారు. వివాహ వేదిక వద్ద పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన శ్రీ సాయి విద్యార్థులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శ్రీసాయి ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు, రాష్ట్రస్థాయి షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు,నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ అధ్యక్షతన శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పూర్తి చేసుకున్న సయ్యద్ సుహానా, ఎం.శివసాహిత్, ఎన్.ప్రేమ్ కుమార్, నవోదయ 2025 సంవత్సరంలో సీటు సాధించిన డి.దీక్షిత్, పి.బాల మురళీధర్ విద్యార్థులను తల్లిదండ్రులు, విద్యాసంస్థల గౌరవ సలహాదారులు కేశవరపు జాలి రెడ్డి, మండల విద్యాశాఖాధికారి పి.వి.రమణయ్య విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ సెల్ ఫోన్‌లను పక్కనపెట్టి తల్లిదండ్రుల మాటలకు విలువనివ్వాలని చెప్పారు. జాలి రెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయి విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో ఈ ప్రాంతానికి ఒక గుర్తింపు తెచ్చారని చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్కులతో పాటు వారి విజయానికి అవసరమైన క్రమశిక్షణ అందించడంలో ఎప్పుడూ శ్రీ సాయి ముందుంటుందని, విద్యార్థుల ప్రతిభకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.మౌనిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో ఈ నెల 21వ తేదీ నేడు ఉదయం 10గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దారా హను మంత రావు తెలిపారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి జడ్పీటీసీ, మండల పరిధిలోని ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ తెలిపారు.

## రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: రెవెన్యూ ఉద్యోగులు తమ హక్కులను కాపాడుకోవడం తోపాటు ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ ఉద్యోగులపై ఉందని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెవెన్యూ డే సంధర్భంగా డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం డివిజన్ కార్యాలయంలో రెవెన్యూ డే ప్రాధాన్యత పై సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు అం దుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వర్తిం చాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజ లకు దగ్గర కావాలన్నారు. ప్రజలతో ఉద్యోగులు సత్సంబంధాలు కలిగి ఉండాలని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ రెవెన్యూ వ్యవస్థ కీలకంగా ఉందని అలాగే ప్రత్యేక గౌరవం కూ డా కలదని ఈ శాఖలో పని చేస్తున్నందుకు గర్వంగా ఫీల్ అవుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఏ.రవి శంకర్, వాసుదేవ రావు, హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చురుకైన నేతగా పువ్వాడి వెంకటేశ్వర్లుకు ప్రశంసలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పటిష్ఠత కోసం రాష్ట్ర స్థాయిలో పలు కీలక మార్గదర్శకాలు అందుతున్న నేపథ్యంలో పామూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశం శ్రద్ధగా సాగింది. తెలుగుదేశం పార్టీ పామూరు మండల పరిశీలకుడిగా మాజీ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ యస్.కె. కపిల్ బాషా పాల్గొని మండల స్థాయి కమిటీల నిర్మాణంపై నేతలతో సమీక్ష జరిపారు. ఈ సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. సమావేశంలో పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్న టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్ఠంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిది అంటూ పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అనంతరం నుచ్చుపొద గ్రామపంచాయతీలో మరో సమీక్షా సమావేశం నిర్వహించి ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కమిటీల దశలవారీగా అమలుపై చర్చించారు. నుచ్చుపొద గ్రామ కమిటీతో ప్రత్యేకంగా భేటీ నిర్వహించి, స్థానిక స్థాయిలో పార్టీ పునాది బలపడేలా సూచనలు అందించారు. ఊ సమావేశంలో అడుసమల్లి ప్రభాకర్, గుంటుపల శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్),యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, గోళ్ళ వెంకటేశ్వర్లు, యారవ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు, మండల, పట్టణ, గ్రామ, యూనిట్, క్లస్టర్, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## నేడు 16 సచివాలయాల్లో యోగాంధ్ర ఏర్పాట్లు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని 16 సచివాలయాల్లో శనివారం యోగ కార్యక్రమం నిర్వహించుటకు అధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు ఎంపీడీఓ యన్.విజయ శుక్రవారం తెలిపారు. ఉలవపాడు సచివాలయం-1 తహశీల్దార్ కె.శ్రీనివాసరావు,ఉలవ పాడు సచివాలయం-2 వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్, వీరేపల్లి ఎంఈఓ పివి రమణయ్య, బద్దిపూడి ఎ.ఇ.ఇ.పి.ఆర్ రమణమూర్తి, రామాయపట్నం హౌసింగ్ ఏ.ఈ ఎస్.కె గౌస్ బాషా, కరేడు వెటర్నరీ డాక్టర్ షేక్ నజ్మా, భీమవరం వెటర్నరీ డాక్టర్ లావణ్య కుమారి, చాగొల్లు వెటర్నరీ ఎ.డి.సురేష్ నాయుడు, కరేడు-3 హార్టికల్చర్ ఆఫీసర్ బి.జ్యోతి, ఉలవపాడు-2 డిప్యూటీ ఎంపీడీఓ సిహెచ్ శ్రీనివాసులు, కరేడు-2 ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి, పెద్దపట్టపుపాలెం ఎపిఎం వెలుగు ఎం.కృష్ణయ్య, చాకిచర్ల ఏపీఓ ఎన్ఆర్ఈజీఎస్ షేక్ అబ్దుల్లా, మన్నేటికోట ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, భీమవరం-2 సి.సి వెలుగు జి.మురళీకృష్ణ, ఆత్మకూరు సిసి సురేష్ కేటాయించిన గ్రామ సచివాలయాల్లో పాల్గొని యోగ కార్యక్రమమును విజయవంతం చేయుటకు ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములు చేసుకొని విజయవంతం చేయవలసిందిగా ఆమె తెలిపారు.

## ఆనంద్ పుట్టిన రోజు వేడుకలో అప్పిశెట్టి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా కాళహస్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పుట్టిన రోజు వేడుకలలో ప్రకాశం జిల్లా గిద్దలూరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, పుంగనూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఇంఛార్జి మదన్ మోహన్ పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ కోలా ఆనంద్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరారు.





# కూటమి ప్రభుత్వంతోనే దర్శి అభివృద్ధి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి హడావుడి,రెచ్చగొట్టే ప్రసంగాలు, మాటలు ఇవన్నీ కూడా జారిపోతున్న తన కేడర్ ను నిలబెట్టుకోవడం కోసమేనని, అయోమయంలో ఉన్న జగన్ ఆ క్రమంలో చేస్తున్న ఈ విన్యాసాలు ప్రజల నుండి ఇంకా దూరం చేస్తున్నాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలో శుక్రవారం హైపవర్ లైట్స్, సైడ్ కాలువల నిర్మాణం, అభివృద్ధి పనులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి అభివృద్ధిలో భాగంగా నగరపాలకంగా ఉన్న దర్శి టూ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసుకోగలిగం తద్వారా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత నేను తీసుకుంటానని. ప్రజలు కూడా మున్సిపాలిటీగా మారిన నగరాన్ని పరిసరాల పరిశుభ్రత శుభ్రత పట్ల ప్రజలు సహకరించాలని డాక్టర్ లక్ష్మి కోరారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ లైట్లు, పచ్చదనం, పార్కుల అభివృద్ధి ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వంలో చేసుకోగలుగుతామన్నారు. దర్శి ప్రాంతంలో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లే దిశగా 100 కోట్లకు పైగా నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రజల ఆశీర్వదించాలని దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎఈ శ్రీనివాస్, కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ - దత్తాత్రేయ, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గం, దర్శి పట్టణం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# నేడు శ్రీ కందుల ఓబుల రెడ్డి వైద్యశాలలో యోగా దినోత్సవం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 21 తేదీన ప్రత్యేక యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత యోగా గురువులు చలపతి రావు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం వైద్యశాల ఎదురుగా ఉన్నటువంటి టిటిడి కళ్యాణ మండపం నందు ఉదయం 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ హాజరు కావడం జరుగుతుంది కావున మీరు, మీ కుటుంబ సభ్యులు , స్నేహితులు, తప్పక హాజరు కాగలరని శ్రీ కందుల ఓబుల్ రెడ్డి వైద్యశాల డైరెక్టర్ అండ్ చైర్మన్ కందుల గౌతం నాగిరెడ్డి ప్రకటనలో తెలిపారు. మెరుగైన ఆరోగ్యం - యోగా తోనే సాధ్యం సమాచారం కొరకు 08596-223787, 084998 36563 నెంబర్లు సంప్రదించగలరు.

# క్యాన్సర్ భాదితునికి ఎన్ఆర్ఐల ఆర్థిక చేయూత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో పేదకుటుంబానికి చెంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గొంట్లపాపయ్య అనుభాదితునికి ఇంటివసతి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మాజీసర్పంచ్ సయ్యద్ బీబీదౌలత్ బాషా ఎన్ఆర్ఐల దృష్టికి తీసుకురావడంతో ఆర్థిక సహకారం అందించారు. పాపయ్య ఇంటి మరమ్మతులు నిమిత్తం కోవిలంపాడు పంచాయతీ మాజీసర్పంచ్ సయ్యద్ బీబీదౌలత్ బాషా ద్వారా సిఎస్ పురం పట్టణానికి చెంది అమెరికాలో ఉంటున్న నాట్స్ అధ్యక్షుడు పాములపాటి మదన్ మోహన్, కొమ్మినేని రమణయ్య అదేవిధంగా కోవిలంపాడుకు చెందిన దౌలత్ కుటుంబసభ్యులు వినయ్ కుమార్ రజియా, సయ్యద్ షారూబాషాలు మొత్తం రూ.30వేలు ఆర్థిక సహాయం చేసి ఇంటి మరమ్మతులకు సంభందించి రేకులు ఇతర పనులు చేయించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న భాదితునికి ఇంటి మరమ్మతులుకు సహకారం అందించిన ఎన్ఆర్ఐలకు అదేవిధంగా దౌలత్ బాషా కృషికి పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రతి ఏడాది అంతర్జాతీయ లెటర్ రైటింగ్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ఉత్తరాలు రాయడంపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రతీ సంవత్సరం యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లెటర్ రైటింగ్ పోటీ నిర్వహించబడుతుంది. ఈ పోటీకి భారతదేశ పోస్టల్ శాఖ భాగస్వామిగా వ్యవహరిస్తూ, అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలలకు సూచనలు జారీ చేసి విద్యార్థుల నుండి ఉత్తరాలను స్వీకరిస్తుంది. 2025 సంవత్సరానికి నిర్వహించిన పోటీలలో ప్రకాశం పోస్టల్ డివిజన్‌కు చెందిన బి.ఆర్.ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, కందుకూరులో చదువుతున్న విద్యార్థిని ఘట్టమనేని సహస్ర రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ మహ్మద్ జాఫర్ సాధిక్ విజేత విద్యార్థినికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. విజేతకు రూ.10వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం వరల్డ్ పోస్టల్ డే రోజున అక్టోబర్ 9వ తేదిన అధికారికంగా అందజే యబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను, భావ వ్యక్తీకరణను, భాషాపట్ల మమకారాన్ని పెంచటంతో పాటు ఉత్తర రాయడం వంటి విలువైన సంప్రదాయాన్ని తిరిగి ప్రోత్సహించడంలో దోహదపడతాయి అని పేర్కొన్నారు. పోస్టల్ శాఖ ప్రతి సంవత్సరం 'డాయ్ ఆఖర్ లెటర్ రైటింగ్ కాంపిటీషన్', 'యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఇంటర్నేషనల్ లెటర్ రైటింగ్' పోటీలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో ఉత్తర రాయడం పట్ల ఆసక్తి పెరిగేలా చేయడానికి, భాషా నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతోందని ఆయన తెలిపారు.




# ప్రశాంతంగా ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

**950 పనులకు గాను రూ.12 కోట్ల మేర చెల్లింపులు**

అద్దంకి, మేజర్‌న్యూస్: సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ అద్దంకిలో శు క్రవారం ప్రశాంతంగా జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 950 పనులకు గాను రూ.12 కోట్ల మేర ఖర్చు చేశారు. ఇందులో రూ.3.78 కోట్ల మెటీరియల్, రూ.8.22 కోట్ల నగదు చెల్లింపులు జరిపారు. కొన్ని గ్రామపంచాయతీల్లో చేపట్టిన పనుల వద్ద కూలీలు మస్టర్లలో సంతకాలు లేనట్లు సిబ్బంది గుర్తించారు. కొన్ని పనుల వద్ద కొలతల్లో తేడాలు ఉన్నట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వేలమూరిపాడు, బొమ్మనంపాడు, కుంకబాడు, మోడేపల్లి తదితర గ్రామాల్లో ఇలాంటి సమస్యలున్నట్లు తనిఖీ సిబ్బంది వెల్లడించారు. మండలంలోని శింగరకొండపాలెం గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద సాగు చేసిన ఉద్యాన పంట మొక్కలు తొలగించినట్లు తనిఖీ సిబ్బంది సూచించగా వారికి చెల్లింపులు నిలుపుదల చేసినట్లు ఏపీఓ గాయత్రిలక్ష్మి చెప్పారు. ఉదయం పది గంటల నుంచి రాత్రి 7.45 గంటల వరకు నిరాటంకంగా ప్రజావేదిక గ్రామసభ జరిగింది. పీడీ విజయలక్ష్మి, ఏపీడీ సువార్తమ్మ, ఎంపీడీవో బి.సింగయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొల్లూరు మండల తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జనరల్ సెక్రెటరీ, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ వారైనా దివంగత తోట సుధాకర ప్రసాద్ కి ఘన నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ బి వెంకటేశ్వరను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రతిభ కనబరిచిన మరి కొంతమందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, జేఏ తేజ మండల రెవెన్యూ శాఖ వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# వంద మందికి కంటి వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ పంచాయతీ వద్ద మాడా వెంకట సుబ్బారావు ( చిన్న మునసబు) జ్ఞాపకార్థం వారి కుమారుడు మాడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫోకస్ కంటి వైద్యశాల వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి కళ్ళజోళ్ళ,10 మందికి శుక్లాల ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు, మూనిపల్లె చిన్న,మాడా శేషగిరిరావు, మర్రి భవన్నారాయణ, మాడా నాగఅంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌పిఎంలను సరిచేసుకోవాలి: తహశీల్దార్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని భూములకు సంబంధించి రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ఎల్‌పిఎం నెంబర్ల వల్ల చాలా మంది మహిళ లు తల్లికి వందనం పథకం లబ్ది కోల్పోతున్నారని ఎక్కువ భూమి ఉన్నట్లు చూపిస్తుంది. జాయింట్ ఎల్‌పిఎం నెంబర్లు ఉన్న వాళ్ళు ఈ నెల 30వ తేది లోపు మీ హక్కు పత్రములు తెచ్చుకొని సింగల్ ఎల్‌పిఎం నెంబరును సబ్ డివిజన్‌లో నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమిక భువనమ్మ



**దర్శి లో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు**



దర్శి మేజర్ న్యూస్. వైసీపీ హయాంలో చంద్రబాబు పై అక్రమంగా కేసు పెట్టి, దుర్మార్గం గా జైలు లో ఉంచిన సమయం లో రాష్ట్ర వ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టి కూటమి ప్రభుత్వం ఏర్పాటు లో నారా భువనేశ్వరమ్మ కీలక భూమిక పోషించారని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. అన్న ఎన్టీఆర్ కుమార్తె, మా మార్గదర్శి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సూచనల మేరకు ఎల్. పి రోడ్ లోని డాక్టర్ లక్ష్మి ఇంటి వద్ద నారా భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తూ కేక్ ను మాజీ ఎమ్మెల్యే పాపారావు కట్ చేశారు. వేలాది మందికి ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమెను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పాపారావు కోరారు. భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కార్యకర్తలు ప్రార్థించారు చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండె ఆగిపోయిన తేదేపా కార్యకర్తల కుటుంబాలను మీ కుటుంబంగా భావించి "నిజం గెలవాలి" యాత్రతో వారికి అండగా నిలిచిన మీ స్ఫూర్తి పార్టీ కుటుంబ సభ్యుల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న గుర్రం బాలకృష్ణ రెండో వార్డ్ కౌన్సిలర్ వి.సి.రెడ్డి జూపల్లి కోటేశ్వరరావు నారపుశెట్టి మధు, బెళ్ళ శ్రీను గోపిశెట్టి అనూష యాదగిరి వాసుఅంబటి గోవింద్ రెడ్డి కల్లూరి సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం మహా పుణ్యక్షేత్రంలోని స్వయంభూక వెలసిన శ్రీ పార్వతీ త్రిపురాంబా సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరిదేవి ఉభయ దేవాలయాలలో స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు విశేష పూజలను చేశారు. త్రిపురాంతక క్షేత్రంలో కుమారగిరి కొండపై స్వయంభూగా వెలసిన శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయాలను దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లకు కర్పూర నీరాజనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయ దేవాలయాలలోని స్వామి అమ్మవార్లను దర్శించ వచ్చిన దంపతులు అమ్మవారి ఆలయంలో శ్రీ చక్రం పీఠం వద్ద ప్రత్యేక కుంకు పూజలను చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించవలసిన భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకములు గోత్రనామార్చ నలు, ప్రత్యేక పూజలను చేసిన ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రి ప్రసాద్ శర్మలు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. ఉభయ దేవాలయాల ఆలయ కార్యనిర్వాహ ణాధికారి అనిల్ కుమార్ ఉభయ దేవాలయాలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించి పర్యవేక్షించారు.

## లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జులై 5న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు రాజీ చేసే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించ వలసినదిగా గిద్దలూరు న్యాయవాదులకు శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ తెలియజేశారు. తద్వారా విలువైన సమయ పాలన, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. రాజీమార్గమే రాజమార్గమని, ఇరు పార్టీలు ప్రశాంతంగా కలిసి ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.ఎన్.శేషశ యానరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.తిరుమల ప్రసాద్, ఏజిపి డి.సంగీతరావు, సీనియర్ న్యాయవాదులు పి.రాజశేఖర్‌రెడ్డి, కె.హిమశేఖర్ రెడ్డి, ఎస్.వి.భాస్కరరావు, కె.రవిప్రకాష్ బాబు, బి.ఐజాక్ మొగల్ హజరాంబి, జూనియర్ న్యాయవాదులు జె.రంగమోహన్, డి.సిద్దయ్య, వివిఎన్ సుధీర్ కుమార్, కె.విక్రమాదిత్య రెడ్డి, పి.లావణ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:మండలంలోని నల్లమడుగుల మండలపరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు సమకూర్చిన నోటుపుస్తకాలు, పెన్నులు, పలకలు తదితర స్టడీమెటీరియల్ శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.రామసుబ్బారావు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామస్థులు విద్యార్థులకు అవసరమైన స్టడీమెటీరియల్ అందించి విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని అదేవిధంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య నమోదు పెంపుకు గ్రామస్థులు సహకారం అందించాలని విద్యార్థులను విద్యాపరంగా తీర్చిద్దేందుకు కృషిచేస్తామని తెలిపి దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. హెచ్‌యం రామసుబ్బారావు, ఉపాధ్యాయులు అహ్మద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 27 నుంచి ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలను పురస్కరించుకొని మహాసభల ప్రాముఖ్యతను వివరిస్తూ ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి, అనంతరం చీమకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అఖిల భారత మహాసభలు జూన్ 27 నుండి 31వ తేదీ వరకు 5రోజులు జరగనున్నాయి. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభలో దేశంలో విద్యారంగ పరిస్థితులను చర్చించడం జరుగుతుంది.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ప్రాతినిత్యం వహిస్తూ 1000 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారు. ప్రపంచ దేశాల విద్యార్థి ఐక్యత ప్రదర్శిస్తూ పలు దేశాల విద్యార్థి సంఘాల నాయకులు కూడా పాల్గొని సౌహార్ద సందేశాన్ని ఇస్తారు.దేశంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాకు సంబంధించిన విద్యను నేడు కేంద్రం చేతుల్లోకి తీసుకుంది.విద్య సామాన్యుడికి అందని ద్రాక్షలాగా మార్చివేసింది.విదేశీ యూనివర్సిటీలు రూపంలో మెకాలే తరహా విద్యావిధానం కు ఆహ్వానం పలుకుతున్నది. విద్య కాషాయీకరణ , కార్పొరేటీకరణ, కేంద్రీకరణ లక్ష్యంగా నూతన విద్యా విధానం తీసుకువచ్చారు.ఈ నేపథ్యంలో జరిగే జాతీయ మహాసభలు దేశ విద్యారంగ భవిష్యత్తు దిశా నిర్దేశాన్ని నిర్ణయిస్తాయి. గత మూడు సంవత్సరాల కాలంలో దేశంలో అమలైన విద్యారంగా స్థితిగతులు చర్చించి భవిష్యత్తు విద్యారంగ పరిరక్షణ కోసం అవసరమైన ఉద్యమ కార్యచరణ నిర్ణయించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే విజయ్, జిల్లా సహాయక కార్యదర్శి %+%.దేవరాజు జిల్లా కమిటీ సభ్యులు పాండు రంగారావు, గంగాంజి విజయ్ ఆనంద్ చీమకుర్తి మండల నాయకులు నాగుల్ మీరా, వాసుబాబు, శ్రీకాంత్, మణికంఠ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## 24న వైఎస్ షర్మిల ఒంగోలు పర్యటనను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ పిలుపు**



కొండేపి, మేజర్‌న్యూస్ : ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర కాంగ్రెస్ బలోపేతానికి రాష్ట్ర విభజన హామీలు కేంద్రం నెరవేర్చేటట్టు చేయడానికి కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలని కొండేపి నుండి జన సమీకరణ జరగాలని కొండేపి నియోజకవర్గ మండల అధ్యక్షులకు కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొండేపిలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పూర్వ వైభవానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ప్రజలు కూడా బిజెపి ప్రభుత్వం మీద విసిగిపోయారన్నారు. జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు న్యాయం జరగాలంటే దళితులపై దాడులు ఆగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వస్తే తప్ప దళితులకు న్యాయం జరగదని అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో కొండేపి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు, జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శశి కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పోలయ్య, రవికుమార్, ఇతర కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిన్న దోర్నాల గ్రామములో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని తెలియచేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి లార్వ పరిశీలించి, తొట్లు, డ్రమ్ములపై మూతలు వేయాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, లేకుండా చూడాలని, దోమలు పెరగకుండా చూడాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులు రా కుండా జాగ్రత్త వహించాలని తెలియచేశారు. అనంతరం హైస్కూల్ నందు బాల బాలికలకు, దోమల ద్వారా వచ్చే వ్యాధులు, మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడు వ్యాపు, వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఎంపీ.హెచ్.ఏ, జె.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏ.ఎన్.ఎం.రాణి, ఆశ, ప్రియాంక, హైస్కూల్ హెడ్ మాస్టారు, టీచర్స్, కె.ఇజ్రాయెల్, మలేరియా సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత : ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొని మాట్లాడుతూ యోగా వలన ఏకాగ్రత, మానసిక, శారీరక ధృఢత్వాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు. గురువారం వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా సాధన చేశారు. వ్యాయామ యోగాలో మెళకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాదాత రామయ్యకు కన్నీటి నివాళులు

## విద్యాదాత రామయ్యకు కన్నీటి నివాళులు- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పారిశ్రామికవేత్తలు ప్రముఖులు

కందుకూరు, మేజర్ న్యూస్: ప్రకాశం విద్యాసంస్థల అధినేత, విద్యాదాత డాక్టర్ కంచర్ల రామయ్య ఆకస్మిక మరణం అందరినీ కలచివేస్తుంది . అక్షరాల వెలుగులు పంచడమే తన జీవిత లక్ష్యంగా జీవించిన ఆ మహనీయుడు, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. ఆయన కేవలం ఒక విద్యాసంస్థల అధినేత కాదు, వేలాది మందికి స్ఫూర్తినిచ్చిన గురువు, ఆదర్శప్రాయుడు అని ప్రముఖులు కొనియాడారు. కంచర్ల రామయ్య ఇక లేరని సమాచారంతో సమాచారంతో తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు కర్ణాటక అనేకమంది ప్రముఖులు వ్యాపార వేత్తలు రాజకీయ ప్రముఖులు పారిశ్రామికవేత్తలు, భారీగా తరలివచ్చి ఆయనకు నివాళులర్పిస్తున్నారుదీంతో ఆ విషాద వదనంగా మారింది.ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి కంచర్ల రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య పార్థివదేహానికి మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. రామయ్య కుమారులైన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను, డాక్టర్ శ్రీనివాస్ ను ఓదార్చారు. రామయ్య మరణం తీరని లోటు అని అన్నారు.

డాక్టర్ కంచర్ల రామయ్య పార్టీవ దేహానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నివాళులు అర్పించారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య పార్థివదేహానికి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, ఉన్నం వీరాస్వామి, షేక్ రఫీ, మేడా మల్లికార్జున, తలతోటి మస్తాన్, రమణయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ వ్యవస్థాపకులు , సీనియర్ జర్నలిస్టు కంచర్ల రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఒంగోల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. రామయ్య కుమారులైన ఎమ్మెల్సీ శ్రీకాంత్ ను ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. డాక్టర్ కంచర్ల రామయ్య ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రకాశం విద్యాసంస్థల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య భౌతిక దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి వి ప్రసాద్, సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య, రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కే వీరారెడ్డి బుధవారం రామయ్య భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుమారులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రామయ్యతో వారికున్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొని ఆవేదన చెందారు. విద్యార్థి దశలో ప్రజానాట్యమండలి కళాకారునిగా ఆయనతో వారికున్న అనుబంధం తలుచుకొని బాధపడ్డారు. నిరంతరం సిపిఐ ఉద్యమాలకు ఎల్లవేళలా ఆయన అందించిన సహాయ సహకారాలను ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సిపిఐ మరువలేదని అలాంటి మంచి మనసున్న వ్యక్తి మన మధ్య లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు.







అదేవిధంగా కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, నాయకులు వై ఆనందమోహన్ కంచర్ల రామయ్య భౌతిక దేహానికి నివాళులర్పించారు .

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య పార్థివ దేహానికి ప్రకాశం జిల్లా మాజీ జడ్పి చైర్మన్ ఈదర హరిబాబు నివాళులు అర్పించారు



కంచర్ల రామయ్య మరణానికి టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు సంతాపం ప్రకటించారు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు పూర్వ విద్యార్థి మరియు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ చైర్మన్ అయినటువంటి డాక్టర్ కంచర్ల రామయ్య అకాల మరణానికి చింతిస్తూ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి రామయ్య గారు చేసిన కృషిని అందించిన చేయూతని గుర్తు చేసుకున్నారు. వారి మరణం కళాశాలకు మరియు అనేక మంది పేద విద్యార్థులకు తీరనిలోటు అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు రామయ్య గారు కళాశాలకు అందించిన సేవలను, ఆర్థిక తోడ్పాటును ఈ సందర్భంగా గుర్తు చేసుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

